శభాష్.. శ్యామ్‌సుందర్ పలివాల్!

- పాప పుడితే 111 మొక్కలు నాటే ఆనవాయితీ
- స్ఫూర్తి నింపిన సామాజిక ఉద్యమకారుడు
- ఎంపీ సంతోష్‌కుమార్ అభినందనలు
- ఎక్స్ (ట్విట్టర్)లో భావోద్వేగంతో రూపొందించిన షార్ట్‌ఫిల్మ్ షేర్

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): పర్యావరణ క్షీణతతో సమాజం ఎంతటి విపత్తును ఎదుర్కొంటున్నదో..ఆడబిడ్డల నిష్పత్తి పడిపోతే అంతే ప్రమాదాన్ని ఎదుర్కొంటుందన్న భావనతో రూపొందించిన ఓ షార్ట్‌ఫిల్మ్‌పై రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ స్పందించారు. ఈ మేరకు ఆ వీడియోను తన ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. దీనికి స్ఫూర్తిగా నిలిచిన శ్యామ్‌సుందర్ పలివాల్ 30 ఏండ్లుగా చేస్తున్న కృషిని అభినందించారు. ఆడబిడ్డ పుడితే పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న వైనాన్ని కొనియాడారు. రాజస్థాన్ రాష్ట్రంలో బలోత్రా జిల్లా పిప్లాంత్రికి చెందిన శ్యామ్‌సుందర్ సామాజిక ఉద్యమకారుడు. ఫాదర్ ఆఫ్ ఎకో ఫెమినిస్ట్‌గా పేరొందారు. ఆయన తన సొంత గ్రామంతోపాటు సమీప గ్రామాల్లో ఎక్కడ ఆడపిల్ల పుట్టినా ఆమె పేరిట 111 మొక్కలు నాటుతూ, ఇతరులతో నాటిస్తూ వస్తున్నారు. ఆయన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2021లో పద్మశ్రీతో సత్కరించింది. పలివాల్ కృషిలో భాగస్వామ్యమైన ఆస్ట్రల్ ఫౌండేషన్ ఆయా గ్రామాల్లో నాటిన మొక్కల పరిరక్షణకు 13 కిలోమీటర్ల మేర పైపులైన్‌ను ఏర్పాటు చేసింది. తాజాగా దవాఖానలో అమ్మాయి పుడితే ఊరు ఊరంతా తరలిరావడం, వేడుకగా మొక్కలు నాటడంపై రూపొందించిన షార్ట్‌ఫిల్మ్ భావోద్వేగంతో కూడుకొని ఉన్నది. ఈ వీడియోను షేర్ చేసిన ఎంపీ సంతోష్‌కుమార్.. పలివాల్ కృషి అద్భుతమైనదని, స్త్రీ సాధికారత కోసం ఆయన చేస్తున్న ఈ యజ్ఞం కొనసాగాలని ఆకాంక్షించారు.

ఎంపీ సంతోష్‌కుమార్

గుడ్డు.. వెరీగుడ్

నెక్ సలహాదారు డాక్టర్ బాలస్వామి

ఖైరతాబాద్, అక్టోబర్ 13 : కోడి గుడ్డు కొవ్వును పెంచుతుందనేది అపోహ మాత్రమేనని, రోజు నాలుగు గుడ్లు తింటే ఆరోగ్యం చెక్కచెదరదని నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (నెక్) సలహాదారు డాక్టర్ కరణం బాలస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నెక్ సీఈవో డాక్టర్ ఏజిల్ కుమార్, పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్‌సింగ్, నెక్ జోనల్ సంఘం అధ్యక్షులు జక్క సంజీవరెడ్డి, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కే మోహన్‌రెడ్డితో కలిసి కోడి గుడ్డు విశిష్టత తెలియజేసే బ్రోచర్లను ఆవిష్కరించారు. గుడ్డులోని పచ్చ సొన కంటే తెల్ల సొలోనే అధిక పోషక విలువలుంటాయని చెప్పారు. 44 ధాతువులుండే పచ్చ సొన తినడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరిగి చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని, రక్తపోటు, మధుమేహం అదుపులో ఉంటుందని వివరించారు. గుడ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నెక్ కేంద్ర సభ్యుడు డీ సుధాకర్, పౌల్ట్రీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు డీఎస్ సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర హేచరీస్ జనరల్ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న బాలస్వామి తదితరులు

అటవీ అధికారులకు ముగిసిన శిక్షణ

ముంబై, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీలో 21వ బ్యాచ్ అటవీ సెక్షన్ అధికారులు, 33వ బ్యాచ్ బీట్ అధికారులకు 6 నెలల శిక్షణ ముగిసింది. 15 మంది సెక్షన్, 70 మంది బీటు అధికారులు శిక్షణ పొందారు. వీరిలో 24 మంది మహిళా అధికారులున్నారు. వీరంతా శుక్రవారం పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్నారు. అనంతరం జరిగిన స్నాతకోత్సవంలో వారికి ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరచినవారికి బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. సెక్షన్ అధికారుల్లో జీ కృష్ణగీత్ 4 బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. డీ రేగ్యా, జీ ప్రవీణ్‌కుమార్ 3, కే రాధిక 2, టీ శ్రీనివాసరావు, ఆర్ మంజుల, యూ చంటి ఒక్కో బంగారు పతకాన్ని సాధించారు. బీట్ అధికారుల్లో టీ హరితకు 2, వీ రంజిత్ కుమార్‌కు 2, పీ శ్రీలతకు 2, ఎం హరినాయక్, ఎస్ వినయ్, టీ వెంకటేశ్, ఎన్ మహేశ్‌గౌడ్, కే సాయిదీప్తి, ఎం స్రవంతి, బీ నగేశ్, కే అమ్రియ నాయక్‌కు ఒక్కో బంగారు పతకం లభించాయి. రాష్ట్ర ప్రధాన అటవీ సంరక్షణాధికారి, అటవీదళాల అధిపతి ఆర్ఎం డోబ్రియాల్ హాజరైన ఈ కార్యక్రమంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి (హరితహారం) సీ సువర్ణ, ముఖ్య సంరక్షణాధికారి రామలింగం, కోర్సు డైరెక్టర్లు వీ రామమోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతం

- ప్రపంచంలో ఇదే తొలిసారి
- చరిత్ర సృష్టించిన 'యశోద' వైద్యులు
- పురుగుమందు తాగిన యువకుడికి కొత్త జీవితం

మారేడ్‌పల్లి, అక్టోబర్ 13: ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్సలో సికింద్రాబాద్ యశోద దవాఖాన వైద్యులు ప్రపంచ రికార్డు నెలకొల్పారు. పురుగుమందు తాగిన ఓ యువకుడికి ఏకకాలంలో రెండు ఊపిరితిత్తులను విజయవంతంగా మార్పిడి చేసి సరికొత్త చరిత్ర లిఖించారు. ఇందుకు సంబంధించిన వివరాలను దవాఖాన డైరెక్టర్ డాక్టర్ గోరుకంటి పవన్, సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ హరికిషన్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన రోహిత్ (23) విదేశానికి వెళ్లేందుకు తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. దీంతో స్థానిక వైద్యుల సూచన మేరకు కుటుంబసభ్యులు ఆయనను సికింద్రాబాద్ యశోద దవాఖానకు తరలించారు. అనంతరం రోహిత్‌కు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించగా.. పురుగుమందు విషం వల్ల అప్పటికే ఊపిరితిత్తులతో పాటు మూత్రపిండాలు, కాలేయం దెబ్బతిన్నట్టు తేలింది. దీంతో ఆయనకు వెంటనే మెకానికల్ వెంటిలేటర్స్‌తో వైద్యం అందించడంతోపాటు ఎక్మోపై 20 రోజులకుపైగా చికిత్స అందించారు. అయినా ఫలితం లేకపోవడంతో ఊపిరితిత్తులను మార్చడమే ఏకైక మార్గమని నిర్ణయించారు. అనంతరం కుటుంబసభ్యుల అంగీకారంతో తదుపరి చికిత్స మొదలుపెట్టిన వైద్యులు.. ఊపిరితిత్తుల మార్పిడి కోసం జీవన్‌దాన్‌లో రోహిత్ వివరాలను నమోదు చేశారు. జీవన్‌దాన్ చొరవతో ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ హరికిషన్, థొరాసిక్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కేతన్ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ మంజునాథ్ బాలే, డాక్టర్ చేతన్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ మిమి వర్గీస్ బృందం 6 గంటలపాటు శ్రమించి ఏకకాలంలో రెండు ఊపిరితిత్తులను విజయవంతంగా మార్చిడి చేశారు. డబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను విజయవంతంగా పూర్తిచేయడం ప్రపంచంలో ఇది తొలిసారని, ప్రస్తుతం రోహిత్ పూర్తిగా కోలుకోవడంతో శుక్రవారం డిశ్చార్జి చేశామని వైద్యులు తెలిపారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యశోద దవాఖాన డైరెక్టర్ గోరుకంటి పవన్, తదితరులు.

గీతం వర్సిటీకి 13.69 కోట్ల గ్రాంట్

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : డ్రగ్ డిస్కవరీ, మెరైన్ బయాలజీ రిసెర్చ్‌లో పరిశోధనలకు గీతం డీమ్డ్ యూనివర్సిటీ రూ.13.69 కోట్ల గ్రాంట్‌ను దక్కించుకొన్నది. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీశాఖ ద్వారా ఈ గ్రాంట్‌ను గీతం పొందింది. ఈ నిధులతో డ్రగ్ డిస్కవరీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు.

పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు

- చలికాలంలో మండుతున్న ఎండలు
- సాధారణం కంటే 3-5 డిగ్రీలు అధికం
- వారం పాటు ఇదే తరహా ఎండవేడిమి
- హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భగభగమంటున్నాయి. సాధారణంగా చలికాలంలో క్రమంగా తగ్గాల్సిన ఉష్ణోగ్రతలు వేసవిని తలపిస్తున్నాయి. ప్రస్తుతం నైరుతి సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలిస్తుంటాయి. ఇంకా ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించనప్పటికీ సాధారణంగా ఈ పాటికి వాతావరణం చల్లబడుతుంది. కానీ, రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తున్నది. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణానికి మించి 3-5 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదు అవుతూ, వేసవి సీజన్‌ను తలపిస్తున్నది. వాతావరణంలో తేమ తగ్గడంతో ఉక్కపోత పెరుగుతుండగా, ఆకాశం మేఘాలు లేకుండా నిర్మలంగా ఉంటుండటంతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి.

మరోవారం ఇదే వాతావరణం

రాష్ట్రంలో నైరుతి తిరోగమన ప్రక్రియ చివరి దశలో ఉంది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల నుంచి రుతుపవనాలు పూర్తిస్థాయిలో తిరోగమించాయి. శుక్రవారం నల్లగొండ వరకు చేరినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత వారం రోజులకు ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించవచ్చని అంచనా వేసింది. ఈ క్రమంలో వాతావరణంలో మార్పులు ఉంటాయని, దీంతో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకావచ్చని పేర్కొన్నది. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణశాఖ వెల్లడించింది.

శుక్రవారం ఉష్ణోగ్రతలు

జిల్లా	సెల్సియస్
ఖమ్మం	36.2
భద్రాచలం	36
ఆదిలాబాద్	35.8
నల్లగొండ	35.5
నిజామాబాద్	35.3
రామగుండం	35
మెదక్	34.6
హనుమకొండ	34.5
హైదరాబాద్	33.2
మహబూబ్‌నగర్	33

24 వరకు పాలిటెక్నిక్‌లకు దసరా సెలవులు

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలకు సాంకేతిక విద్యాశాఖ దసరా సెలవులను ప్రకటించింది. శనివారం నుంచి 24 వరకు సెలవులిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. కాలేజీలు తిరిగి 25న పునఃప్రారంభమవుతాయని వెల్లడించారు.

ఏఐ ఎడ్యుకేషన్ టూల్ ఆవిష్కరించిన ఇన్ఫినిటీ లెర్న్

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఎడ్యుకేషనల్ టూల్ - వర్చువల్ ఇంటెలిజెంట్ సిస్టమ్ ఫర్ టైలర్డ్ అకడమిక్స్(విస్టా-VISTA)ను గురువారం ఆవిష్కరించినట్టు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎడ్‌టెక్ విభాగం ఇన్ఫినిటీ లెర్న్ ఒక ప్రకటనలో తెలిపింది. చదువుకు రక్షణ కవచంగా ఉండే భావనను రీ-డిజైన్ చేయడమే విస్టా లక్ష్యమని వెల్లడించింది. ఈ టూల్ విస్తృత స్థాయిలో అనేక ప్రశ్నలను అర్థం చేసుకొని సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తుందని ఇన్ఫినిటీ లెర్న్ తెలిపింది. విద్యార్థుల సందేహాలను తీర్చడమే కాకుండా వారు వివిధ సబ్జెక్టులను లోతుగా అర్థం చేసుకునేందుకు ఈ టూల్ సాయం చేస్తుందని వివరించింది. పాఠ్య ప్రణాళికలను అంశాలవారీగా రూపొందించడంలో ఈ టూల్ ఉపాధ్యాయులకు కూడా ఉపయోగపడుతుందని తెలిపింది.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్
మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ
EOI Notice No. C1/282/2023-24
తేది: 09-10-2023
ప్రింటర్లు, జిరాక్స్ మెషీన్ల కొరకు కాంట్రాక్ట్‌లు మరియు ఇతర విడిభాగాల సరఫరా కొరకు ఆసక్తిగల ఏజెన్సీల నుండి కమిషనర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వారు దరఖాస్తులు కోరుతున్నారు.
సం/- కమిషనర్,
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO No.8136-PP/CL/Advt/1/2023-24, Dt: 13/10/2023

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
నోటిఫికేషన్
ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, సంవత్సరం 2023-2027 కొరకు సిస్టమ్ అభివృద్ధి పథకం క్రింద 400/11 KV ఉద్దండాపూర్ SS మరియు కనెక్టెడ్ బేలు మరియు ట్రాన్స్‌మిషన్ లైన్ల వద్ద 220/132 KV ఫీడర్లను ప్రతిపాదిస్తోంది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో EHT ట్రాన్స్‌మిషన్ నష్టాలు తగ్గించుట, ఓల్టేజ్ ప్రొఫైల్స్ యొక్క అభివృద్ధి & అదనపు లోడ్ డిమాండ్‌ను తీర్చుట కొరకు ప్రతిపాదించబడినది.
1. సిస్టమ్ అభివృద్ధి పథకం:
(T.O.O. (CE-PRLIS) Ms. No.1776, తేది: 11.09.2023)
I) 2 నంబర్లు 500 MVA ICT లతో నిర్మాణంలో గల 400/ 11KV LIS ఉద్దండాపూర్ వద్ద 220 KV ఫీడర్స్ నెలకొల్పుట. ii) సుమారు 60 కి.మీ. పొడవు లైన్‌తో 400 KV LIS ఉద్దండాపూర్ నుండి ప్రస్తుతంగల 220/132 KV SS కోస్గి వరకు 220 KV DC లైన్ స్థాపన, iii) సుమారు 50 కి.మీ. పొడవు లైన్‌తో 400 KV LIS ఉద్దండాపూర్ నుండి ప్రస్తుతంగల 220/132 KV SS షాద్‌నగర్ వరకు 220 KV DC లైన్ స్థాపన, iv) 2 నంబర్లు 160 MVA PTR లతో నిర్మాణంలో గల 400/11 KV LIS ఉద్దండాపూర్ వద్ద 132 KV ఫీడర్స్ నెలకొల్పుట. v) సుమారు 45 కి.మీ. పొడవు లైన్‌తో 400 KV LIS ఉద్దండాపూర్ నుండి ప్రస్తుతంగల 132 KV SS బాలానగర్ వరకు 132 KV DC లైన్ స్థాపన. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003లోని సెక్షన్ 164, సెంట్రల్ యాక్ట్ నం. 36 ఆఫ్ 2003 క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ, తెలంగాణ ప్రభుత్వం, ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ 1885 (సెంట్రల్ యాక్ట్ 13 ఆఫ్ 1885)లోని నిబంధనల క్రింద టెలిగ్రాఫిక్ అథారిటీ కలిగి ఉన్న పనుల తగిన సమన్వయం కొరకు అవసరమైన టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్ల ప్రయోజనం కొరకు లేదా ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌మిషన్ కొరకు విద్యుత్ సరఫరా లైన్లు లేదా విద్యుత్ ప్లాంట్ వేయుటకు అధికారాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, తెలంగాణ రాష్ట్రంలోని ట్రాన్స్‌మిషన్ సప్లై లైసెన్సీ మరియు నార్డర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ మరియు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ లేదా వారి అధీకృత ప్రతినిధులకు సంక్రమింపజేసింది. ఆసక్తిగల/ నష్టపోయిన ఎవరైనా వ్యక్తి ఈ నోటిఫికేషన్ ప్రచురణ తేదీ నుండి రెండు (2) నెలలలోగా చీఫ్ ఇంజినీర్/ PRLIS, టిఎస్‌ట్రాన్స్‌కో, విద్యుత్ సౌధ, ఖైరతాబాద్, హైదరాబాద్-500082 వారికి అభ్యర్థన చేయవచ్చును. గడువు తేదీ తరువాత అందిన అభ్యర్థనలు పరిశీలించబడవు మరియు టిఎస్‌ట్రాన్స్‌కో అవసరమైనంత తగిన విచారణ చేసిన తరువాత తగినదని భావించిన విధంగా మార్పులతో/ మార్పులు లేకుండా గడువు తేదీ తరువాత పై పనులను చేపడుతుంది.
Ro No.28/23 సం/- చీఫ్ ఇంజినీర్/PRLIS

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
సదరన్ రీజినల్ ఆఫీస్ (SRO)
7వ అంతస్తు, ఓవర్సీస్ టవర్స్, 756-L, అన్నాసాలై, చెన్నై- 600002, తమిళనాడు
టెలి. బోర్డ్: +91-44-28880222/28526686
అన్‌ట్రేసబుల్ డిఫాల్టర్స్ వివరాల ప్రచురణ
ఆదాయ పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 222తో చదువబడే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1992లోని సెక్షన్ 28A క్రింద రికవరీ ఆఫీసర్, SEBI ద్వారా దిగువ డిఫాల్టర్ (లు) రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడినది. అయితే, దిగువ టేబుల్‌లో తెలిపిన విధంగా డిఫాల్టర్ (లు) చివరిగా తెలిసిన వారి చిరునామాకు నోటీసు (లు) ఆఫ్ డిమాండ్ అందజేయబడలేదు.

క్ర సం.	డిఫాల్టర్ (లు) పేరు	PAN	డిఫాల్టర్ (లు) యొక్క ఆఖరిగా తెలిసిన చిరునామా	రికవరీ సర్టిఫికెట్ నంబరు(లు)	నోటీస్ ఆఫ్ డిమాండ్ తేది
1	ప్రభాకర రావు ఆలోకం	ADDPA1386P	ప్లాట్ నం.25, ఆదర్శ్ అవెన్యూ, నిజాంపేట్ (గ్రా), కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ (మం), హైదరాబాద్-500090	6188	03-01-2023
2	సంపత్ కుమార్ మీసాల	AIIPM9512D	ప్లాట్ నం.501, ప్లాట్ నం.60, జ్యోతి హోమ్స్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్,తెలంగాణ-500073	6156	23-12-2022
3	బిరాదర్ ఖండే రావు	AMPPB3934M	14-1-346/C,మంగళ్‌హాట్, వార్డ్ 14, సర్కిల్ IV,సీతారాంపేట్ హైదరాబాద్,తెలంగాణ-500012	6329	21-03-2023
4	శాంత రథి	AEGPR1136Q	ఇం.నం. 3-5-6A,రామ్‌కోఠి హైదరాబాద్,తెలంగాణ-500001	6328	21-03-2023
5	పూజ పర్తాని	AIKPP0742N	ఇం.నం. 1-9-596,అడిక్‌మెట్ హైదరాబాద్,తెలంగాణ-500044, ఇండియా	6765	05-07-2023
6	పుష్కర్ పర్తాని	PLEPP8184J	ఇం.నం. 1-9-596,అడిక్‌మెట్ న్యూ నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044,ఇండియా	6767	05-07-2023

పై పేరుగల డిఫాల్టర్ (లు) 28-10-2023 లోగా పైన తెలిపిన చిరునామాకు లెటర్ పంపుట ద్వారా లేదా surajmohanm@sebi.gov.inకు ఇమెయిల్ పంపుటద్వారా రికవరీ ఆఫీసర్‌ను సంప్రదించవలసిందిగా సూచించడమైనది. పైన తెలిపిన డిఫాల్టర్ యొక్క ఆచూకీ ఎవరైనా వ్యక్తికి తెలిస్తే 28-10-2023లోగా పైన తెలిపిన చిరునామాకు లెటర్ పంపుట ద్వారా లేదా surajmohanm@sebi.gov.inకు ఇమెయిల్ పంపుటద్వారా సదరు వివరాలు రికవరీ ఆఫీసర్‌కు అందించుట ద్వారా తెలుపవచ్చు.
తేది: 13-10-2023 సూరజ్ మోహన్. M.
ప్రదేశం: చెన్నై (రికవరీ ఆఫీసర్)
cbc 15204/11/0182/2324

SUPER HIT.. నేడే చూడండి
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.00PM
PVR ఇనిఆర్బిట్ - మాదాపూర్ 2.35PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00AM
PVR ఎర్రమంజిల్ 11.00AM
PVR మూసారంబాగ్ 11.25PM
PVR ఎస్2 - మల్లాపూర్ 4.45PM
INOX డి.ఎస్.ఎమ్ - మలక్‌పేట 3.00PM
INOX సత్వ నెక్స్ట్ - కవాడిగూడ 5.00PM
INOX అశోక - వై.జంక్షన్ 10.40PM
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 3.00PM
మిరజ్ - ఐడిఎల్ 12.00PM
మిరజ్ - చందానగర్ 12.00PM
AMR మౌలాలి 12.30PM
PLATINUM అమీర్‌పేట 3.45PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30PM
ఏషియన్ ఎన్ఎక్స్‌టి - ఉప్పల్ 10.20PM
GPR కూకట్‌పల్లి 4.30PM
రాధిక - కాప్రా 10.15PM
ఏషియన్ ప్లాటినా - కొంపల్లి 10.25PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.20PM
లక్ష్మీ కళ - మూసాపేట్ 6.30PM
ఎఎఎ - అమీర్‌పేట్ 7.25PM
TIVOLI సికింద్రాబాద్ 1.50PM
స్పష్ట ఎ/సి - కాటేదాన్ 2.30PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
లక్ష్మీసరసింహ - మియాపూర్
INOX ఎం.జె.ఆర్ - నారపల్లి 7.35
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా కాంప్లెక్స్ - చింతల్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
పివిఆర్ యస్ 2 - వరంగల్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, తిరుమల - కరీంనగర్, ముక్తాఎ2 శ్రీనివాస - కరీంనగర్, గీతా ఉపాధ్రసాద్ - నిజామాబాద్, పివిఆర్ వేణు - నిజామాబాద్, పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్, సత్య - సూర్యాపేట్, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, రామకృష్ణ - నకిరేకల్, వెంకటేశ్వర - వనపర్తి, సాయిదత్త - మెదక్

SUPER HIT.. నేడే చూడండి
సగిలేటి కథ
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 6.40PM
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.35PM
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.20PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.30AM
PVR గలేరియా - పంజాగుట్ట 12.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 7.55PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 12.45PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.35PM
PVR ATRIUM - గచ్చిబౌలి 10.35PM
PVR ఎస్2 - మల్లాపూర్ 1.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.45PM
INOX డి.ఎస్.ఎమ్ - మలక్‌పేట 11.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వ నెక్స్ట్ - కవాడిగూడ 5.30PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 9.30PM
మిరజ్ - ఐడిఎల్ 9.30PM
మిరజ్ - చందానగర్ 9.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00PM
లక్ష్మీసరసింహ - మియాపూర్ 10.00PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 1.30PM
PLATINUM అమీర్‌పేట 6.45PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30PM
ఏషియన్ ప్లాటినా - కొంపల్లి 1.20PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.35PM
GPR కూకట్‌పల్లి 1.30PM
ఏషియన్ ఎన్ఎక్స్‌టి - ఉప్పల్ 1.20PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 7.35PM
లక్ష్మీ కళ - మూసాపేట్ 11.30AM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15PM
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
శివసాయి ఎ/సి - ఐజా
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
సత్య 70 ఎ/సి - సూర్యాపేట్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మిరజ్ ఎ/సి - రాయచూర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
ఏషియన్‌గీతా - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్

SUPER HIT.. నేడే చూడండి
నీతోనే నేను
శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తాట్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15
లక్ష్మీకళ - మూసాపేట్ 9.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్ - మాదాపూర్ 10.15AM
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.50AM
PVR గలేరియా - గచ్చిబౌలి 11.10AM
PVR ఎస్2 - మల్లాపూర్ 12.00PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.50PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 2.50PM
INOX GSM- మధీనగూడ 4.00
INOX సత్వ - కవాడిగూడ 2.15
INOX అశోక - వై.జంక్షన్ 8.00
AMR మౌలాలి 12.00PM
GPR టిపిఆర్ - కూకట్‌పల్లి 12.00PM
వెంకట్రామ ఎ/సి - వరంగల్
యస్2 ఎ/సి - వరంగల్
పివిఆర్ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ముక్తాఎ2 శ్రీనివాస - కరీంనగర్
VLS శ్రీరామ ఎ/సి - జగిత్యాల
ఏషియన్ సాయిదత్త - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
ఏషియన్ నటరాజ్ - నిజామాబాద్
గీతా ఉపాధ్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ జీవన్ రెడ్డి ఎ/సి - ఆర్మూర్
సితార 70 ఎ/సి - సంగారెడ్డి
స్వర్ణకమలమందిర్ ఎ/సి - జనగాం
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మీ ఎ/సి - శంకరంపేట్
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్